# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

బుధవారం | 3 డిసెంబర్ 2025 | పేజీలు 8


ఫుడ్ పాయిజన్.. 15 మంది విద్యార్థులకు అస్వస్థత..

## ఒకరి పరిస్థితి విషమం



హైదరాబాద్ పెన్ పవర్: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఉదయం అల్పాహారం తిన్న విద్యార్థులు

-4 లో



## విద్య వ్యాపారం కాదు..!

# బాధ్యత..!

బాలల సంపూర్ణ రక్షణ బాధ్యత స్కూల్ యాజమాన్యానిదే: సీత దయాకర్..

- పూర్ణిమ స్కూల్ ఘటనపై మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం..
- ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలల హక్కుల కమిషన్ చైర్మన్ సీత..
- పిల్లల భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని యాజమాన్యాలకు హెచ్చరిక..
- చిన్నపాటి నిర్లక్ష్యం..! పిల్లల ప్రాణాలకు ముప్పు తలపెట్టే ప్రమాదం ఉంది..
- విద్యాలయాల్లో పిల్లల భద్రతలో రాజీ లేదు.. మేడ్చల్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ ప్రారంభం.

-2 లో

జీడిమెట్ల షాపూర్ నగర్‌లోని పూర్ణిమ ప్రైవేటు పాఠశాలలో ఐదేళ్ళ చిన్నారిపై ఆయమ్మ పైశాచిక దాడి ఘటనను బాలల హక్కుల కమిషన్ చైర్మన్ సీరియస్‌గా తీసుకుంది.. సోమవారం అధికార యంత్రాంగంతో పాటు, బాలల హక్కుల కమిషన్ సభ్యులు, పాఠశాల సందర్శన లోనూ వీస్తూపోయే షాకింగ్ అంశాలు వెలుగులోకి వచ్చాయి.. ఈ నేపథ్యంలోనే మంగళవారం, విద్యాశాఖ అధికారులు, ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యంతో కలిసి బాలల హక్కుల కమిషన్ చైర్మన్ సీత దయాకర్ అత్యవసర సమావేశం అయ్యారు.. ఈ సమావేశంలో పలు కీలక అంశాలను పేర్కొంటూ, బాలల భద్రతపై స్కూల్ యాజమాన్యాల బాధ్యతను స్పష్టంగా తెలియజేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ప్రైవేట్ పాఠశాలల్లో సేఫ్టీ, సెక్యూరిటీ చర్యల అమలుపై మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాను పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేశారు.. పోక్సో చట్టం, కౌన్సెలింగ్, సీసీ కెమెరాలు, వాహన భద్రత వంటి అంశాలపై పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.. ఇలాంటి సంఘటనల సమయంలోనే కాకుండా, ముందస్తు నివారణ చర్యలకే ప్రాధాన్యం ఇవ్వాలని కమిషన్ సీతా దయాకర్ సూచించారు.. ప్రతి పాఠశాలలో కమిటీల ఏర్పాటు చేయాలని, నెలవారీ సమావేశాల ద్వారా సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 2:



తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్..

# పోక్సో, పోష్, ఫైర్ సేఫ్టీ

## పాఠశాలలకు సమగ్ర భద్రతా నిబంధనలు..

ప్రపంచ మానవహక్కుల సమితి జాతీయ డైరెక్టర్ మధుబాబు చికిలే..

- మేడ్చల్ కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మధుబాబు..
- విద్యాశాఖ క్షేత్రస్థాయి పర్యవేక్షణ లోపంతో ఇలాంటి ఘటనలు పునరావృతం..
- మార్గదర్శకాలను అనుసరించకుండా పాఠశాలలకు అక్రమ అనుమతులు..
- కన్‌స్ట్రక్షన్ పర్మిషన్, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ తప్పనిసరి అయినప్పటికీ నిర్లక్ష్యమే..!
- రెసిడెన్షియల్ ఇళ్ళలో పాఠశాలలు నిర్వహిస్తుండటం..
- లీజు అగ్రిమెంట్‌నే ప్రమాణికంగా తీసుకుని, అక్రమ భవనాలలో పాఠశాలల నిర్వహణ..

-3లో



## హిల్ట్ భూముల వ్యవహారం..

### భారత రాష్ట్ర సమితి పోరుబాట



హైదరాబాద్ పెన్ పవర్: హిల్ట్ భూముల వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి పోరుబాటకు సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ పాలసీతో కలిగే నష్టాన్ని ప్రజలకు వివరించనుంది. పారిశ్రామిక వాడల్లో పర్యటించేందుకు 8 నిజనిర్ధారణ బృందాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు నేతలకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు

-4 లో

# విద్య వ్యాపారం కాదు..! బాధ్యత..!

## ముందస్తు నివారణ చర్యలే ముఖ్యం..

విద్యాలయాల్లో పిల్లల భద్రతకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాలలో విద్యతో పాటు, వారికి అవసరమైన సదుపాయాలు తప్పనిసరి కల్పించాలని అన్నారు.. మన ఇంట్లో మన పిల్లల పట్ల ఎంత బాధ్యతగా వ్యవహరిస్తామో, అంతే బాధ్యతగా వారిపట్ల ఉండాలన్నారు.. సంఘటనలు జరిగిన తరువాత తీసుకునే చర్యలకంటే..! ముందస్తుగా తీసుకునే నివారణ చర్యలు ముఖ్యమన్నారు.. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా, పాఠశాల యాజమాన్యాలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.. పిల్లలకు శారీరక శ్రమ అవసరమని, అందుకు గ్రౌండ్స్‌లో అడుకోవాలని తద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని ఆమె తెలిపారు.. పిల్లలకు సంబంధించిన చట్టాల పట్ల పాఠశాలలోని సిబ్బంది అందరికి అవగాహన కల్పించడమే కాకుండా.. చట్టాలు అమలు పరచాలని సూచించారు.. ప్రతి పాఠశాలలో కమిటిలను ఏర్పాటు చేసుకొని ప్రతి నెల సమావేశమై సమస్యలపై చర్చించి, పరిష్కార మార్గాలను చూడాలని అన్నారు..




- మొదటి పేజి తరువాయి

విద్య అనేది వ్యాపారం కాదని, బాధ్యతగా స్వీకరించడం తోపాటు, బాలలను అన్ని విధాలుగా కాపాడాల్సిన బాధ్యత కూడా పాఠశాల యాజమాన్యాలదేనని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ ఛైర్మన్ సీత దయాకర్ అన్నారు.. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో, జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, "సేఫ్టి అండ్ సెక్యూరిటి ఆఫ్ ద చిల్డ్రన్ ఇన్ ద స్కూల్" అనే కార్యక్రమానికి కమీషన్ సభ్యులు చందన, సరిత, డిఈఓ విజయ కుమారిలతో కలిసి కమిషన్ ఛైర్మన్ సీత దయాకర్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల షాపూర్ నగర్ పూర్ణిమ స్కూల్‌లో, చిన్నారిపై ఆయమ్మ జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు గాను ప్రైవేట్ స్కూల్స్‌లో ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం, కౌన్సిలింగ్స్, సేఫ్టీ మెజర్స్, పిల్లలకి కౌన్సిలర్స్, సిసి కెమెరాలు, వెహికిల్స్ మెజర్స్, పొక్సొ చట్టంపై అవగాహన వంటి అంశాలపై పైలెట్ ప్రాజెక్టుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాను ఎంపిక చేసుకొని బాలల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారా లేదా అనే విషయాన్ని పర్యవేక్షిస్తామని కమిషన్ ఛైర్మన్ సీత దయాకర్ అన్నారు..

## పిల్ల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే బాధ్యులు..

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ, పిల్లల పరిరక్షణ చాలా ముఖ్యమని చిన్న చిన్న నిర్లక్షాలతో పెద్ద సమస్యలు ఉత్పన్నమవుతాయని, ఎలాంటి నిర్లక్ష్యాలకు తావు లేకుండా పూర్తి బాధ్యత స్కూల్ యాజమాన్యాలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని కాపాడాలన్నారు. పిల్లలకు తల్లిదండ్రులతో పాటు టీచర్లే ముఖ్యమని, వారి భవిష్యత్తుకు ఉపాధ్యాయులే బాధ్యులన్నారు. తెలంగాణాకు ఉత్తమ పౌరులను అందించే బాధ్యత టీచర్లదేనని, ప్రతిఒక్క విద్యార్థి పట్ల శ్రద్ధ వహించాలని ఒకరు, ఇద్దరి పట్ల నిర్లక్ష్యం వహించిన అది సరికాదన్నారు. పాఠశాల యాజమాన్యాలు తెలిపిన సమస్యలను తాము పరిశీలిస్తామని అదనపు కలెక్టర్ అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కిషన్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, తదితరులు పాల్గొన్నారు..





కమిషన్ చైర్మన్ సీతా దయాకర్‌కి మొక్కను అందజేస్తున్న, అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా..

## జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వాహన తనిఖీలు

**హైదరాబాద్ పెన్ పవర్:**,సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. కొడిమ్యాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా బార్డర్ వద్ద ఏర్పాటు చేసిన దొంగల మర్రి చెక్‌పోస్ట్ ను ఎస్పీ గారు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తునామని, నగదు, మద్యం, ఉచిత పంపిణీలు, ఇతర ప్రలోభాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున పోలీసులు అన్ని శాఖల సమన్వయంతో ఎనోర్స్మెంట్ డ్రైవ్‌ను కఠినంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. "ఓటర్లను ప్రలోభ పెట్టే ఏ చర్యలకు కూడా ఎవరూ పాల్పడవద్దు అని ఎన్నికలకు సంబంధించి అక్రమంగా నగదు, మద్యం లేదా వస్తువులు తరలిస్తే, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. సరైన ఆధారాలు లేకుండా భారీ మొత్తంలో డబ్బులు తీసుకెళ్తే సీజ్ చేయడం జరుగుతుందని ,అత్యవసర అవసరాలకు నగదు తీసుకెళ్తే తగిన బిల్లులు, పత్రాలు వెంట ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. చెక్‌పోస్ట్ వద్ద సిబ్బంది ప్రతి వాహనాన్ని క్షుణ?ంగా, పకడ్బందీగా తనిఖీ చేయాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

# పోక్సో, పోష్, ఫైర్ సేఫ్టీ:
## పాఠశాలలకు సమగ్ర భద్రతా నిబంధనలు



మధుబాబు చికిలే.. ప్రపంచ మానవహక్కుల సమితి జాతీయ డైరెక్టర్..

**పపంచ మానవహక్కుల సమితి జాతీయ డైరెక్టర్ మధుబాబు చికిలే..**

- మేడ్చల్ కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మధుబాబు..
- విద్యాశాఖ క్షేత్రస్థాయి పర్యవేక్షణ లోపంతో ఇలాంటి ఘటనలు పునరావృతం..
- మార్గదర్శకాలను అనుసరించకుండా పాఠశాలలకు అక్రమ అనుమతులు..
- కన్‌స్ట్రక్షన్ పర్మిషన్, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ తప్పనిసరి అయినప్పటికీ నిర్లక్ష్యమే..!
- రెసిడెన్షియల్ ఇళ్ళలో పాఠశాలలు నిర్వహిస్తుండటం..
- లీజు అగ్రిమెంట్‌నే ప్రమాణికంగా తీసుకుని, అక్రమ భవనాలలో పాఠశాలల నిర్వహణ..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 2: పిల్లల భద్రతపై పాఠశాలలకూ కఠినమైన చట్టాలు, నిబంధనల అమలు తప్పనిసరి అయినప్పటికీ విద్యాశాఖ పర్యవేక్షణ లేమితో, విద్యా చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని..! అందుకే అవగాహనా రాహిత్యంతో ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని, ప్రపంచ మానవహక్కుల సమితి జాతీయ డైరెక్టర్ మధుబాబు చికిలే అన్నారు.. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మధుబాబు పాల్గొన్నారు.. పిల్లల భద్రత విషయంలో పాఠశాలల యాజమాన్యం ఏమాత్రం అలసత్వం వహించరాదని విద్యా చట్టాలు చెబుతున్నప్పటికీ, ఆచరణలో సాధ్యం కావడం లేదని అన్నారు.. పిల్లలను పాఠశాలకు పంపించే ప్రతి తల్లిదండ్రుల మొదటి ఆకాంక్ష భద్రతేనన్న విషయాన్ని గుర్తు చేస్తూ, పిల్లలను శారీరకంగా శిక్షించడం, పిల్లల పట్ల నిర్లక్ష్యం, లైంగిక వేధింపులు, ప్రమాదాలు జరగకుండా ఖచ్చితమైన భద్రతా వ్యవస్థలు అమలు చేయాలని ఆయన సూచించారు.. పాఠశాలల్లో అమలు చేయాల్సిన ప్రధాన అంశాలు, పోక్సో చట్టం, పోష్ చట్టం, కమిటీల నియామకం తప్పనిసరి అని పేర్కొన్నారు.. జీవన భద్రత నియమాలు, ఆరోగ్య ప్రమాణాలు, అంతర్గత ఎస్ఓపీ లను తప్పనిసరిగా పాటించాలని స్పష్టంచేశారు..

### విద్యా చట్టం ప్రకారం పాఠశాలలదే పూర్తి బాధ్యత..

తెలంగాణ, ఏపీ విద్యా చట్టం%-%1982 ప్రకారం, పాఠశాలలు సరైన భవనాలు, మౌలిక సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు కలిగి ఉండాల్సిందే. పిల్లల ఆరోగ్యం, భద్రత, సంక్షేమం పూర్తిగా పాఠశాల యాజమాన్యాల బాధ్యతగా పేర్కొంది. శారీరక శిక్షలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేస్తూ, నిబంధనలు అతిక్రమించే, యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ చట్టం హెచ్చరించింది..తెలంగాణ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ స్వతంత్ర పాఠశాలలు (ఏర్పాటు అండ్ నియంత్రణ చట్టం,2018) ప్రైవేట్ పాఠశాలల నియంత్రణ చట్టం 2018 ప్రకారం, ప్రైవేట్ పాఠశాలలు భద్రతా ప్రమాణాలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. సీసీటీవీ కెమెరాలు, అగ్నిమాపక భద్రతా పరికరాలు, శుభ్రమైన టాయిలెట్లు లేకపోతే చర్యలు తప్పవని, పాఠశాల పరిధిలో పిల్లలకు ఏ ప్రమాదం జరిగినా పూర్తి బాధ్యత పాఠశాల యాజమాన్యం బాధ్యత వహించాలి..

### స్కూల్ బస్సులపై కఠిన నియమాలు..

రవాణా శాఖ గైడ్‌లైన్స్ ప్రకారం, ప్రతి స్కూల్ బస్సులో జీపీఎస్, సీసీటీవీతో పాటు మహిళా ఆయా ఉండాల్సిందే. డ్రైవర్‌కు కనీసం పది సంవత్సరాల అనుభవం, క్రిమినల్ కేసులు లేకుండా, ఉండాలని, పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరి అని స్పష్టం చేసింది.. ఉపాధ్యాయులు, ఆయాలు, బస్సు సిబ్బందికి పోలీస్ బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్ తప్పనిసరి అని పోలీస్ శాఖ స్పష్టం చేసింది. పోక్సో అమలు భాగంగా, స్కూల్‌లో క్రిమినల్ కేసులున్న వారికి ఉద్యోగావకాశం లేదని పేర్కొంది..'బాలల రక్షణలో భాగంగా ఈ విధానాన్ని' రూపొందించాల్సిందేనని స్పష్టం చేసింది.

### సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్కూల్ భద్రత విధానం..

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్కూల్ భద్రతా మార్గదర్శకాలు (2017, 2019) ప్రకారం అన్ని పాఠశాలల్లో సీసీటీవీ కెమెరాలు తప్పనిసరి. స్కూల్ బస్సుల్లో జీపీఎస్, కెమెరాలు, ఆయాలకు అనుమతి ఇవ్వాలని సూచించింది. టాయిలెట్లు, స్టోర్‌రూములు వంటి ప్రాంతాల్లో పిల్లలు ఒంటరిగా ఉండకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించింది. ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా 'బడి భద్రత కమిటీ' ఏర్పాటు చేయాలని పేర్కొంది.. అగ్ని ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి పాఠశాలకు ఫైర్ "నో అబ్జెక్షన్ సర్టిఫికెట్"(ఎన్ఓసి) పొందాలని, అగ్నిమాపక మార్గాలు స్పష్టంగా ఏర్పాటుచేయాలని సూచించింది. ప్రతి ఏడాది అవగాహన కల్పించేందుకు, ఫైర్ డ్రిల్ నిర్వహించటం తప్పనిసరి అని పేర్కొంది..

# పోరండ్లలో రోడ్డెక్కిన రైతులు...

**తరుగు పేరుతో ధాన్యం కొనుగోలులో కోత పెడుతున్నారని ఆందోళన**

హైదరాబాద్ పెన్ పవర్:
కరీంనగర్ జిల్లాలో రైతుల ఆందోళనకు దిగారు. ధాన్యం కొనుగోలులో జాప్యం తరుగు పేరుతో కోత పెట్టడాన్ని నిరసిస్తూ ధర్నా రాస్తారోకో నిర్వహించారు. తిమ్మాపూర్ మండలం పోరండ్లలో సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరగడం లేదని రైతన్నలు రోడ్డెక్కి ధర్నా చేశారు. సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న గొర్రెల సొసైటీ కార్యాలయాన్ని మూసి వేయించారు. సొసైటీ ఎదుట రైతులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. నెల రోజుల నుండి కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల 43 కిలోల చొప్పున తూకం వేసి ట్రాక్టర్లను రైస్ మిల్లర్ల వద్దకు పంపితే తరుగు పేరిట బస్తాకి మరో ఐదు కిలోలు అదనంగా కట్ చేశారని రైతులు తెలిపారు. తరుగు పేరిట రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం సొసైటీ పాలకవర్గం చొరవ తీసుకొని తరుగు పేరిట కోత పెట్టకుండా వెంటనే ధాన్యం కొనుగోలు చేసేలా చూడాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనతో సొసైటీ అధికారులు రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రస్తుతం 3000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లు నుంచి అలాట్మెంట్ వచ్చిందని తెలిపారు. అధికారుల హామీతో రైతుల ఆందోళన విరమించారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాస్తున్నాం: రేవంత్ రెడ్డి

- సోనియా, రాహుల్ గాంధీలపై అక్రమ కేసులను ఖండిస్తూ లేఖ రాస్తామన్న రేవంత్ రెడ్డి
- నేషనల్ హెరాల్డ్ పేరుతో మనీలాండరింగ్ కేసులు పెట్టి వేధించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం
- కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నేషనల్ హెరాల్డ్ ప్రారంభించాలనుకున్నారని వెల్లడి



హైదరాబాద్ పెన్ పవర్:సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమ కేసులు బనాయించడాన్ని ఖండిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వారికి తెలంగాణ ప్రజలంతా అండగా ఉంటారని ఆయన భరోసా ఇచ్చారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తమ పార్టీ నేతలపై కేసులు పెడితే భయపడేది లేదని స్పష్టం చేశారు. దేశం కోసం గాంధీ కుటుంబం ఎంతో త్యాగం చేసిందని ఆయన కొనియాడారు. సాధారణంగా ప్రైవేటు సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని, కానీ ఎప్పుడో మూతబడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో ఆర్థికంగా ఆదుకోవాలని సోనియా గాంధీ భావించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలనే ఉద్దేశంతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పునరుద్ధరించే ప్రక్రియను చేపట్టారని పేర్కొన్నారు. పత్రికను నడిపేందుకు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా కొంతమంది కాంగ్రెస్ నాయకులను తీసుకున్నారని అన్నారు. షేర్ క్యాపిటల్‌కు సంబంధించి కాంగ్రెస్ పార్టీ నుంచి నిధులు బదిలీ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చారని, ఇందులో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వానికి సంబంధించినది లేదని ఆయన అన్నారు. అదే సమయంలో ఎవరు కూడా జేబులో ఒక్క రూపాయి వేసుకోలేదని స్పష్టం చేశారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తులన్నీ నెహ్రూవేనని ఆయన వ్యాఖ్యానించారు.వారసత్వంగా ఉన్న పత్రికను నడపాలని సోనియా గాంధీ భావించారని, కానీ మనీలాండరింగ్ కేసులు పెట్టి వేధించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మానసిక ధైర్యం కోల్పోకుండా సోనియా, రాహుల్ గాంధీలు కేసులను ఎదుర్కొన్నారని చెప్పారు. దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ ప్రచారాన్ని అడ్డుకోవాలని మళ్లీ కేసులు పెట్టారని అన్నారు.

# పవన్ కల్యాణ్ 'దిష్టి' వ్యాఖ్యలపై పొన్నం ప్రభాకర్ ఫైర్

- పవన్ కళ్యాణ్ 'దిష్టి' వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం
- రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలున్నాయని విమర్శ
- మీ తుపానుకు మేం ఏమీ అనలేదు.. మేమెందుకు దిష్టి పెడతామంటూ ఫైర్
- పవన్ వెంటనే క్షమాపణ చెప్పాలని, చంద్రబాబు స్పందించాలని డిమాండ్



హైదరాబాద్ పెన్ పవర్:ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన 'దిష్టి' వ్యాఖ్యలపై తెలంగాణ బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి రెండు రాష్ట్రాల మధ్య సౌహార్ద వాతావరణాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. మంగళవారం హుస్నాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోవడానికి తెలంగాణ ప్రజల దిష్టి తగలడమే కారణమంటూ పవన్ కల్యాణ్ చేసినట్లుగా చెబుతున్న వ్యాఖ్యలపై పొన్నం తీవ్రంగా స్పందించారు. "మీ సముద్రం నుంచి వచ్చే తుపాను మా రాష్ట్రాన్ని ముంచేస్తున్నా మేమెవరినీ తప్పుబట్టలేదు. అది ప్రకృతి అని భావించాం. కానీ డిప్యూటీ సీఎం స్థాయిలో ఉండి ఇలాంటి మాటలు మాట్లాడతారా? కోనసీమపై మేమెందుకు దిష్టి పెడతాం?" అని ఆయన నిలదీశారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అన్నదమ్ముల్లాంటివని, ఇలాంటి వ్యాఖ్యలు ఇరు రాష్ట్రాల ప్రజల మధ్య అగాధాన్ని సృష్టిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీతో పొత్తులో ఉన్న ప్రభుత్వ ప్రతినిధి ఇలా మాట్లాడటం బాధాకరమని అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, బీజేపీ నాయకత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

## స్వతంత్ర అభ్యర్థిగా.. మర్రి రవిందర్ రెడ్డి నామినేషన్..



**ఖమ్మం, పెన్ పవర్ న్యూస్, నవంబర్ 2:** కాకరవాయి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా మర్రి రవీందర్ రెడ్డి సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సమయంలో గ్రామ ప్రజలు ఘనంగా స్పందించారు.ఓటుకు నోటు రాజకీయాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని, అధికార,ప్రతిపక్ష పార్టీలకు తాను దీటుగా నిలబడతానని రవీందర్ రెడ్డి ప్రకటించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని తనను ఎన్నికల బరిలోకి దిగుతున్నానని ఆయన వెల్లడించారు.అధికార, ప్రతిపక్ష పార్టీలను ఆశ్చర్యపరిచే విధంగా మర్రి రవీందర్ రెడ్డి నామినేషన్ గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

**ఫుడ్ పాయిజన్.. 15 మంది విద్యార్థులకు అస్వస్థత..**

## ఒకరి పరిస్థితి విషమం

- మొదటి పేజీ తరువాయి

యథావిధిగా పాఠశాలకు వెళ్లారు. అరగంట అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో.. వారిని ఆస్పత్రికి తరలించారు. ఉదయం పెట్టిన ఉప్మాలో పురుగులు వచ్చాయని, ఆ విషయాన్ని వార్డెన్‌కు చెప్పడంతో పారవేశారని విద్యార్థులు తెలిపారు. ఆ తర్వాత అరటిపళ్లు, బిస్కెట్లు తిని స్కూల్‌కి వెళ్లారు. కొద్దిసేపటికే కడుపునొప్పి, వాంతులైనట్లు విద్యార్థులు చెబుతున్నారు.

## హిల్ట్ భూముల వ్యవహారం.. భారత రాష్ట్ర సమితి పోరుబాట

- మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. విలువైన భూములను తక్కువ ధరకు కట్టబెడుతున్నారని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది. మార్కెట్ విలువ కంటే అతి తక్కువ ధరకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందని కేటీఆర్ విమర్శించారు. హిల్ట్ పాలసీ పేరుతో రూ.5 లక్షల కోట్ల ప్రజాధనం కొల్లగొట్టేందుకు కుట్ర జరుగుతోందని మండిపడ్డారు.

బుధ, గురువారాల్లో పారిశ్రామికవాడల్లో పార్టీ బృందాలు పర్యటిస్తాయన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని భూములను బహుళ వినియోగ జోన్లుగా మార్చేందుకు ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే.

## మర్రి చెన్నారెడ్డికి నివాళులు

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ ముఖ్యమంత్రి , మాజీ గవర్నర్ మర్రి చెన్నారెడ్డి 29 వ వర్ధంతి సందర్భంగా ఇందిరాపార్క్ రాక్ గార్డెన్లోలో ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమా ర్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నివాళులు అర్పించారు. కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ , రామచంద్రరావు, మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి, ఎమ్మెల్సీ కొమురయ్య , మర్రి చెన్నారెడ్డి తనయులు మర్రి రవీందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ప్రపంచ యుద్ధం వస్తుంది..!

## ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:**టెక్ బిలియనీర్ ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో ఐదు పదేళ్లలో ప్రపంచ యుద్ధం జరగొచ్చని జోస్యం చెప్పారు. ఎందుకు యుద్ధం వస్తుంది ఎలా వస్తుంది అనే అంశాలపై స్పష్టత లేకుండా ఓ పోస్ట్ లో తన అభిప్రాయాన్ని చెప్పడం ఇంటర్నెట్ లో సంచలనంగా మారింది. 5 నుంచి 10 ఏళ్లలో యుద్ధం అనివార్యం అన్నారు. 2030నాటికి యుద్ధం ప్రారంభమవుతుందని అంచనా వేశారు. ప్రపంచ పాలన..అణు నిరోధకత ప్రభావంపై ఓయూజర్ పోస్ట్కు టెస్లా CEO సమాధానం ఇస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎలాన్ మస్క్ వ్యాఖ్యలకు నెటిజన్లు షాక్ అయ్యారు. ప్రపంచ కుబేరుడు, టెక్ దిగ్గజం, ట్రంప్ టీంట్ కీరోల్ పోషించిన వ్యక్తి ఎలాన్ మస్క్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో నిజంగానే ప్రపంచ యుద్ధం వస్తుందా అని గందరగోళంలో పడ్డారు. ఇది నిజమేనా అని ఎలాన్ మస్క్ AI ఫ్లాట్ ఫాం Grokలో వెతకడం ప్రారంభించారు.నెటిజన్ల ప్రశ్నలకు Grok స్పందిస్తూ.. అయితే ఎలాన్ మస్క్ తన పోస్టులో ఎలాంటి వివరణ పెట్టలేదని సమాధానం ఇచ్చింది. అయితే గతంలో దీనికి సంబంధించి కొన్ని సాక్ష్యాలను చూపించారు ఎలాన్ మస్క్..వలసలు, ఉనికిని చాటుకొని రాజకీయాలు, యూరప్ , యూకే లలో అంతర్యుద్ధాలు, తైవాన్ పై అమెరికా , చైనా సంఘర్షణలు, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వంటివి మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీసే అవకాశం ఉందని గతంలోనే ఎలాన్ మస్క్ హైలైట్ చేశారని గ్రోక్ తెలిపింది.

## నేడు హుస్నాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీ అధ్యక్షులు,పార్టీ ముఖ్య నేతలు..ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా హుస్నాబాద్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసే అభివృద్ధి కార్యక్రమాలు హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కి ఏటి సి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్,గిరిజన గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లు, హుస్నాబాద్ మున్సిపాలిటీ పలు అభివృధి కార్యక్రమాలకు, అధునాతన డ్రైవింగ్ ట్రాక్ తో కూడిన ఆర్టీఏ కార్యాలయానికి, ఇందిరా మహిళా శక్తి బజార్ కు,ఉమ్మాపూర్ లో అర్బన్ ఫారెస్ట్ పార్క్, హుస్నాబాద్ టూ అక్కన్నపేట వరకు 4 లేన్ రోడ్డుకు,రాజీవ్ రహదారి నుండి కొత్తపల్లి, హుస్నాబాద్ వరకు 4 లేన్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం హుస్నాబాద్ అక్కన్నపేట రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్. హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ జెండాలు, కటౌట్ల తో అందంగా అలంకరణ. బహిరంగ సభకు భారీ ఎల్ఈ డి స్క్రీన్ లు,పార్కింగ్ ప్రదేశాలు. సభకి తరలి వచ్చే జనాలకు మంచి నీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్స్ వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# పోరాటానికి ముగింపు ఆయుధాలు వీడేందుకు సిద్ధం

### మావోయిస్టుల సంచలన ప్రకటన



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆయుధ విరమణపై మావోయిస్టులు సంచలన ప్రకటన చేశారు. తాము ఆయుధాలు వీడేందుకు సిద్ధంగా ఉన్నామని మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. ఈ మేరకు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. ఆపరేషన్ కగార్ లో భాగంగా మూడు రాష్ట్రాల్లో కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధ విరమణ తేదీని ప్రకటిస్తామని లేఖలో పేర్కొన్నారు. దీంతో,సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. వివరాల ప్రకారం..ఆయుధాలు వీడే విషయమై మావోయిస్టులు తాజాగా లేఖ విడుదల చేశారు. ఈ మేరకు మహారాష్ట్ర,మధ్యప్రదేశ్,ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలను పంపించారు. మావోయిస్టు ప్రతినిధి పేరుతో సీఎంలకు లేఖ అందింది. ఈ లేఖలో మావోయిస్టులు తాము ఆయుధాలు వీడి,సాధారణ జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ముఖ్యంగా,కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ సోను దాదా తీసుకున్న,పోరాటం నిలిపివేయాలన్న, నిర్ణయానికి తాము పూర్తి మద్దతు ఇస్తున్నామని ఈ లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ మావోయిస్టు ప్రతినిధులు ఆయుధాలు విడిచిపెట్టి, ప్రభుత్వ పునరావాస పథకాలను పొందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక వైద్య కేంద్రం



**కరీంనగర్:పెన్ పవర్:**కార్మికులు సిబ్బందికి రూ.30 లక్షల జీవిత బీమాఆరోగ్య జాగ్రత్తలు తప్పక పాటించాలి. పిపీఈ కిట్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి. మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం దృష్ట్యా వారి కోసం ప్రత్యేక వైద్య కేంద్రం ఏర్పాటు చేసి సేవలు అందిస్తామని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. వారధి సొసైటీ సహకారంతో మున్సిపల్ కార్మికులకు పిపిఈ కిట్ల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది.

ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి కార్మికులకు రక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. మున్సిపల్ కార్మికులు విధిగా పిపిఈ కిట్లను ధరించాలని, ఆరోగ్య జాగ్రత్తలను తప్పక పాటించాలని సూచించారు. ఇప్పటికే మునిసిపల్, పంచాయతీ కార్మికులకు జిల్లా యంత్రాంగం తరఫున ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం కార్మికులతో సహా జవాన్లు ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ వర్కర్లు ఎలక్ట్రిసిటీ కార్మికులతో సహా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న సిబ్బందికి రూ.30 లక్షల ప్రమాద బీమా చేయించామని వివరించారు. కార్మికుల శ్రేయస్సు కోసం ప్రత్యేక వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కేంద్రంలో వైద్యుడు సహా మందులు అందుబాటులో ఉంటాయని, కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఈ సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. కార్మికులు వారి కేవైసీ వివరాలు సమర్పించాలని సూచించారు. కార్మికుల కోసం ప్రతి నెలా ఈఎస్ఐ చెల్లిస్తున్నామని, అనారోగ్య రీత్యా సెలవులు అవసరమైన వారు ఈఎస్ఐ ద్వారా జీతాలు పొందవచ్చని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతి కార్మికునికి బీమా, వైద్య సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. అనారోగ్యంతో ఉన్న కార్మికులు మెడికల్ ఇన్ వాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. కార్మికుల ఏ సమస్య అయినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ఖాదర్ మొహినుద్దీన్, వేణుమాధవ్, మెడికల్ ఆఫీసర్ సుమన్, వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గం లో ఊరి బయటే వైన్ షాపులు

## ఒంటి గంటకే షాపులు ఓపెన్



**హైదరాబాద్ పెన్ పవర్:** మునుగోడు నియోజకవర్గం లో వైన్ షాపుల నిర్వహణ విషయంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనల ప్రకారమే మద్యం షాపులు దక్కించుకున్న యజమానులు ఊరి బయటే వైన్ షాపులను ఓపెన్ చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే విక్రయాలు మొదలు పెట్టారు.. సాయంత్రం 6 గంటలకు పర్మిట్ రూంలోకి అనుమతిస్తున్నారు..మద్యం షాపులకు కొత్తగా టెండర్లు వేసే సందర్భంలోనే మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మద్యం షాపులు దక్కించుకునే యజమానులకు బెల్ట్ షాపులు నిర్వహించొద్దని సిండికేట్ అవ్వకూడదని, ఊరి బయటే మద్యం విక్రయాలు జరపాలని, పర్మిట్ రూంలకు అనుమతించొద్దని పలు సూచనలు చేశారు రాజ్ గోపాల్ రెడ్డి. వీలైతే స్థానికంగా ఉన్న వ్యక్తులే మద్యం టెండర్లు వేసి దక్కించుకునేలా ప్రోత్సహించారు.. మద్యం టెండర్ల డ్రాలో కొన్ని మద్యం షాపులు స్థానికులు మరికొన్ని స్థానికేతరులు దక్కించుకున్నారు.. మునుగోడు నియోజకవర్గంలో మద్యం షాపులు దక్కించుకున్న యజమానులతో హైదరాబాదులోని తన నివాసంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో మద్యం షాపులను మధ్యాహ్నం 1:00 తర్వాత తెరవాలని, 6 గంటల నుండి పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వాలని, బెల్ట్ షాపులకు మద్యం విక్రయించొద్దని సూచించారు. రాజగోపాల్ రెడ్డి గారు సూచించిన అంశాలకు లోబడి మద్యం షాపులు నిర్వహిస్తామని మాట ఇచ్చారు మద్యం షాపులు దక్కించుకున్న యజమానులు.. ఈరోజు నుండి నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త మద్యం షాపులు ఓపెన్ అయ్యాయి.. మునుగోడు నియోజకవర్గం లోని మండలాలలో ఊరి బయటే మద్యం దుకాణాలను ప్రారంభించి మధ్యాహ్నం 1:00 గంటల నుండి విక్రయాలు ప్రారంభించారు.

# హిల్ట్ భూములపై బీఆర్ఎస్ పోరాటం

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి భారత రాష్ట్ర సమితి సిద్ధమైంది. హైదరాబాద్ మహానగర పరిధిలో రూ. 5 లక్షల కోట్ల విలువైన పారిశ్రా మిక భూములను 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ'పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దాన్ని అడ్డుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకు లతో కూడిన 'నిజనిర్ధారణ బృందాలను' నియమించారు. దీనిలో భాగంగా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశం చేశారు.బీఆర్ఎస్ ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల విలువైన భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్.ఆర్.ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ కుంభకోణం నిజా నిజాన్ని ప్రజల ముందు ఉంచాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టేందుకు, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు డిసెంబర్ 3, 4 తేదీల్లో క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తాయి. ఈ పర్యటనలలో బీఆర్ఎస్ నాయకులు స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకుని, వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచాలని ప్లాన్ చేశారు. ఈ పర్యటనల్లో, పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేం చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాల డిమాండ్లు, ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును, ప్రభుత్వాలు అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టిన అంశాన్ని, వాటి అసలు ఉద్దేశాలను ఈ బృందాలు ప్రజలకు వివరించనున్నాయి.డిసెంబర్ 3, 4 తేదీలలో స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం %దీ=ూ% పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు వివిధ ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. క్లస్టర్-1లో మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో గంగుల కమలాకర్, దేశపతి శ్రీనివాస్ మరియు మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రా పురం ప్రాంతాలను సందర్శించి స్కామ్ ఎలా జరుగుతుందో వివరించనున్నారు. క్లస్టర్-2లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చెర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు. క్లస్టర్-3కు సంబంధించి మధుసూదనాచారి, మర్రి రాజశేఖర్ రెడ్డి, రవీందర్ రావు మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడలను సందర్శించి భూముల ధర, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న చర్యలను ప్రజలకు వివరిస్తారు.ముఖ్యంగా క్లస్టర్-4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సత్యవతి రాథోడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు. మరోవైపు క్లస్టర్-5లో తలసాని శ్రీనివాస్ యాదవ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, నవీన్ రావు సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు. క్లస్టర్-6లో చామకూర మల్లారెడ్డి, శంభీపూర్ రాజు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారు. క్లస్టర్-7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కార్తీక్ రెడ్డి కాటేదాన్, హయత్ నగర్ లో పర్యటిస్తారు. చివరగా క్లస్టర్-8లో మాజీ మంత్రి మహమూద్ అలీ, దాసోజు శ్రవణ్, ఎండీ సలీం చందులాల్ బారాదరి పారిశ్రామిక వాడను సందర్శించి వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని బీఆర్ఎస్ నేతలు తెలిపారు.

# కరెంట్ షాక్ తో యువకుని మృతికి కారకుడైన విద్యుత్ శ‌ఖ లైన్ మెన్ కు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష

**హైదరాబాద్ పెన్ పవర్::** 2020 సంవత్సరంలో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైలార్ దేవరం పల్లి గ్రామంలో విద్యుత్ శాఖలో పనిచేసే లైన్మెన్ అబ్దుల్ జలీల్ ఎల్సి తీసుకోకుండా నిర్లక్ష్యం తో కుషా రెడ్డి అనే యువకుడిని కరెంట్ పోల్పైకి ఎక్కించాడు. షాక్ తో అతని మృతికి కారణమయ్యాడు. ఈ కేసులో వాదోపవాదనలు విన్న వికారాబాద్ జిల్లా ప్రిన్సిపల్ మరియు సెషన్స్ జడ్జి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి నిందితునికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 25,000/- జరిమానా విధించడం జరిగింది అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా వెల్లడించారు.

జరిమానా చెల్లించడంలో విఫలమైతే, నిందితుడు అదనంగా ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుంది

# జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు

**హైదరాబాద్ పెన్ పవర్:** పోలీసు సిబ్బంది ఆరోగ్యం, శ్రేయస్సు దృష్ట్యా జిల్లాలో పని చేస్తున్న హోమ్ గార్డ్స్, పోలీసు సిబ్బంది, అధికారులు ప్రతి ఒక్కరికి ఉచిత వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రాగోలు జేమ్స్ హాస్పిటల్ వారు సౌజన్యంతో హాస్పిటల్ నందు జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పర్యవేక్షణ లో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో డాక్టర్ల బృందం జనరల్ చెకప్ తో పాటు షుగర్, బీపీ, హృదయ సంబంధిత సమస్యలు, కంటి పరీక్షలు, దంత పరీక్షలు వంటి అనేక విభాగాలలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షలు రోజు వారి కొంత మంది చొప్పున జిల్లా వ్యాప్తంగా ఉన్న సిబ్బంది అందరికీ జరుగుతున్నాయి.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని అన్నారు. సిబ్బంది సంక్షేమం దృష్ట్యా ఆరోగ్యం పరిరక్షణ కోసం ఇలాంటి వైద్య శిబిరాలను తరచూ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యవంతమైన పోలీసు సిబ్బందే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరు అని జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

# భాగ్యనగర్ కాలనీలోని టెన్, ఎలెవన్ వైన్ షాప్లు సీజ్




**కూకట్ పల్లి: పెన్ పవర్:** కూకట్పల్లి భాగ్యనగర్ కాలనీలోని టెన్, ఎలెవన్ వైన్ షాప్లను అధికారులు సీజ్ చేసారు. స్థానికుల ఫిర్యాదులతో టౌన్ ప్లానింగ్ అధికారులు దాడులు నిర్వహించారు. అక్రమంగా సెల్లార్లలో మద్యం విక్రయాలు జరుగుతున్నట్టు గుర్తించారు. పోలీస్ బందోబస్తు మధ్య షాపులకు తాళాలు వేసారు. నిబంధనల ఉల్లంఘనపై యాజమాన్యంపై చర్యలు తీసుకుంటున్నారు.

# హమాస్ తరహాలో దాడికి ప్రయత్నం విచారణలో విస్తుపోయే నిజాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై దర్యాప్తులో విస్మయానికి గురిచేసే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా, సహ- నిందితుడు ఫోన్‌లోని డ్రోన్ ఫోటోలు.. హమాస్ తరహా ఆయుధాల ఆధారాలను బయటపెట్టాయి. జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాకు చెందిన జాసిర్ బిలాల్ వనీ అలియాస్ డానిష్.. తన ఫోన్‌లోని హమాస్ తరహా ఆయుధ డ్రోన్ల వాడకానికి సంబంధించిన ఆధారాలను డిలీట్ చేయడానికి ప్రయత్నించాడు. కానీ, జాతీయ దర్యాప్తు సంస్థ (%చీ×ూ%) డానిష్ ఫోన్ నుంచి డ్రోన్ ఫోటోలను స్వాధీనం చేసుకుంది. ఈ ఫోటోలు హమాస్ వాడే డ్రోన్ల తరహాలోనే ఉన్నాయని ఎన్ఐఏ గుర్తించింది. ఈ డ్రోన్ల ద్వారా పేలుళ్లకు పాల్పడేందుకు ఉగ్రవాదులు ప్రయత్నించినట్లు దర్యాప్తులో వెల్లడయ్యింది.డానిష్ ఫోన్ నుంచి తొలగించిన ఫోల్డర్‌లో డ్రోన్లు, రాకెట్ లాంచర్లకు సంబంధించిన అనేక ఫోటోలు, వీడియోలు ఉన్నాయని అధికారులు తెలిపారు. డ్రోన్లలో పేలుడు పదార్థాలను ఎలా అమర్చాలో తెలిపే వీడియోలు కూడా లభించాయి. వీటిని ఒక యాప్ ద్వారా తన సహచరులకు డానిష్ పంపినట్లు సమాచారం. ఈ యాప్‌లో కొన్ని విదేశీ నంబర్లు కూడా ఉన్నట్టు దర్యాప్తులో తేలింది. 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించగల అధునాతన డ్రోన్ల తయారీకి



ఉగ్రవాదులు ప్రయత్నించినట్లు గుర్తించింది. హమాస్ ఉపయోగించే గ్లైడింగ్ రాకెట్ల తరహా రాకెట్లను కూడా వీరు అధ్యయనం చేసినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే మొహమ్మద్ హస్తం ఉన్నట్టు గుర్తించిన సంగతి తెలిసిందే.ఇండొవింగ్స్ సీఈఓ పరాస్ జైన్ ప్రకారం.. ఈ రాకెట్లను ఉపరితలం నుంచి లేదా చేతితోనూ ప్రయోగించవచ్చు. ఇవి గైడెడ్ మిస్సైల్స్‌కు తక్కువ ఖర్చుతో కూడుకున్న ప్రత్యామ్నాయాలు. 20 సెకన్లకు ఒకటి చొప్పున నిమిషంలో మూడు రాకెట్లను ప్రయోగించవచ్చని ఆయన తెలిపారు. హమాస్ వీటిని పెద్ద సంఖ్యలో ఉపయోగిస్తుందని, ఎందుకంటే ఇవి విస్తృత ప్రాంతాన్ని ప్రభావితం చేసి, వేగంగా నష్టాన్ని కలిగిస్తాయని ఆయన చెప్పారు.జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా ఖాజీగండ్‌కు చెందిన డానిష్ అసలు పేరు జాసిర్ బిలాల్ వనీ. ఢిల్లీ పేలుడు వెనుక చురుకుగా వ్యవహరించి, ఉగ్రవాది డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో కలిసి వ్యూహరచన చేసినట్టు ఎన్ఐఏ ప్రకటించింది. డ్రోన్ల మార్పిడిలో డానిష్ నిపుణుడు. ఉగ్రదాడులకు సాంకేతిక సహాయం అందించేలా డ్రోన్లను మార్పులు చేయడం, రాకెట్లను తయారు చేయడానికి ప్రయత్నించడం వంటివి చేశాడని ఎన్ఐఏ తెలిపింది. భారీ బ్యాటరీలతో శక్తివంతమైన డ్రోన్లను తయారు చేయడానికి ప్రయత్నించాడని, కెమెరాలతో పాటు ఎక్కువ బరువున్న బాంబులను వాటి ద్వారా తీసుకెళ్లొచ్చని సమాచారం. చిన్న, ఆయుధాలు అమర్చిన డ్రోన్లను తయారు చేయడంలో అతడికి అనుభవం ఉందని తెలిసింది. డానిష్‌ను నవంబర్ 17న శ్రీనగర్‌లో ఎన్ఐఏ బృందం అరెస్టు చేసింది.

## బిసి సంక్షేమ సంఘం నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

**కరీంనగర్: పెన్ పవర్:**కరీంనగర్ లోని డిసిసి కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడానికి వెళుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు , బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి ఎస్ ఆనంద్ , జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషలక్ష్మి , జిల్లా కన్వీనర్ మియాపురం రవీంద్ర చారి తోపాటు బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులను సీఐ సృజన్ రెడ్డి గారుముందస్తు అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ మాట్లాడుతు రేపు హుస్నాబాద్ లో నిర్వహించే సీఎం ప్రోగ్రాం అడ్డుకుంటామని వారు తెలిపారు. సీఎం కామారెడ్డి లో ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల డిక్లరేషన్ను రేపటి సభలో ప్రసంగించాలని లేనిపక్షంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని అన్ని బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు కుల సంఘాల నాయకులు ప్రధాన రాజకీయ పార్టీ నేతలు అందరం కలిసి నిరసన వ్యక్తం చేస్తూ సభ ముట్టడి చేస్తామని వారు తెలిపారు. డిసెంబర్ 8 , 9 వ తేదీన ఢిల్లీలో జరిగే జంతర్ మంతర్ వద్ద మహాధర్నా పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి వేలాదిమంది తో తరలి వెళ్తున్నామని వారు తెలిపారు. త్వరలో బీసీల కార్యాచరణను ప్రకటిస్తామని వారు తెలిపారు.

## మద్యం దుకాణం తరలింపు కాలనీవాసుల సంబరాలు

**సికింద్రాబాద్ పెన్ పవర్:** మద్యం దుకాణం తరలించడంతో ఎట్టకేలకు తమ పోరాటం ఫలించిందని గురుమూర్తి కాలనీ వాసులు సంబరాలు జరుపుకున్నారు. ఈ పోరాటానికి మొదటి నుండి తమకు అండగా ఉన్నారని సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి కోట నీలిమకు కృతజ్ఞతలు తెలిపారు. తమ పోరాటం ఫలించిన సందర్భంగా నేడు హార్మోని అవెన్యూ వెల్ఫెర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కాలనీ వాసులు సమావేశంలో పాల్గొన్న నీలిమ మాట్లాడుతూ మద్యం దుకాణం కారణంగా కాలనీ వాసులు అనేక అవస్థలు పడ్డారని తెలిపారు. ఎంతో ప్రశాంతంగా ఉండే ఈ ప్రాంతం త్రాగుబోతుల ఆగడాలతో అలజడికి లోనయ్యారని, మహిళలు, పాఠశాలకు వెళ్లే చిన్నారులు, వృద్ధులు, చివరకు పురుషులు కూడా బయటకు వెళ్లాలన్న, బయటకు వెళ్లి తిరిగి రావాలంటే అభద్రతా భావంలో జీవించారని తెలిపారు. ఎట్టకేలకు కాలనీ ప్రజల పోరాటం ఫలించిందని, ముఖ్యంగా ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, మరియు ఎక్సైజ్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఎట్టకేలకు మద్యం దుకాణం వేరే చోటికి తరలించడంతో ప్రజలు పూర్తి సంతోషంగా ఉన్నారని ఆమె వెల్లడించారు. ఈ మద్యం దుకాణానికి వ్యతి రేఖంగా అనేక రూపాల్లో నిరసనలు తెలిపినప్పటికి గత ప్రభుత్వం పట్టించుకోలేదని గుర్తు చేసారు.

## పార్కర్ పరిశ్రమలో కార్మికుడు మృతి బంధువుల అందోళన

**సంగారెడ్డి: పెన్ పవర్:** పటాన్ చెరు పారిశ్రామిక వాడలోని పార్కర్ పరిశ్రమలో కార్మికుడు మృతి చెందాడు. మృతుడు పెద్దకంజర్ల గ్రామానికి చెందిన కుమ్మరి కుమార్ (48). ఉదయం షిఫ్ట్ డ్యూటీకి వచ్చి కంపెనీలోనే అపస్మారక స్థితిలోకి వెల్లిన కార్మికున్ని, పరిశ్రమ యాజమాన్యం హుటా హుటిన హాస్పిటల్ తరలించగ అప్పటికే మృతి చెందినట్లుగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు దృవీకరించారు. మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని పరిశ్రమ గేటు ముందు బంధువులు, గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. విధులకు వచ్చే కార్మికులను లోపలికి వెళ్లనివ్వకుండా గేటు వద్ద బంధువులు, గ్రామస్తులు నిలబడ్డారు. పోలీసులు ఎటువంటి గొడవలు జరగకుండా ఘటనా స్థలికి వచ్చారు.

## నకిలీ పేపర్లతో స్థలాలు కబ్జా

**హైదరాబాద్ పెన్ పవర్:**ఫోర్జరీ సంతకాలు చేసి నకిలీ పత్రాలు సృష్టించి అమాయక ప్రజల భూములు కబ్జా చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని శామీర్ పేట పోలీసులను బాధితులు ఆశ్రయించారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం అంతయిపల్లి బిట్స్ కాలనీలో గత కొద్దిరోజులుగా నకిలీ పత్రాల ముఠా హల్చల్ చేస్తున్నారు. గతంలో అప్పటి ప్రభుత్వం నిరుపేదలకు ప్రభుత్వ భూమిలో 80 గజాల స్థలం కేటాయించి పట్టాలు అందజేశారు. పట్టాలు అందిన నిరుపేదలు ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్నారు. మరీ కొందరు ఆర్థిక పరిస్థితి బాగులేకపోవడంతో నిర్మాణం చేసుకోలేదు. ఇటీవల భూముల ధర పెరగడంతో ఆ స్థలాలలో ఇండ్లు లేకపోవడంతో నకిలీ పట్టా పేపర్లపై ఫోర్జరీ సంతకాలు చేసి నకిలీ పత్రాలు సృష్టించి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. అసలైన లబ్దిదారులు వెళ్లి ప్రశ్నించడంతో వారిని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని శామీర్ పేట్ పోలీసులను బాధితులు ఆశ్రయించారు.

## జవహర్ నగర్ చెత్త డంపుతో అనేక వ్యాధులు

**హైదరాబాద్ పెన్ పవర్:**జవహర్ నగర్ డంప్ యార్డ్ ను ఎంపీ ఈటల రాజేందర్ బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఒకనాడు జనాలు లేనప్పుడు డంపింగ్ యార్డ్ జవహర్ నగర్ లో ఏర్పాటు చేశారు. అప్పుడు 300 టన్నుల చెత్త వేస్తే ఇప్పుడు అది 10 వేల మెట్రిక్ టన్నులకు చేరుకుంది. దమ్మాయిగూడ జవహర్ నారపల్లి ఘట్కేసర్ వరకు ఉన్న ప్రజలు ఈ డంపింగ్ యార్డు వల్ల ఇబ్బంది పడుతున్నారు. జనావాసాల మధ్య డంపింగ్ యార్డ్ కొనసాగడం దుర్మార్గమని అయన అన్నారు.

బీజేపీ కొట్లాడడంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీచేస్తే.. అప్పటి ప్రభుత్వం 2017 లో నగరం నాలుగు మూలలా చెత్త డంపింగ్ యార్డులు ఏర్పాటు చేస్తామని అఫిడవిట్ దాఖలు చేసింది కానీ చేయలేదు. 2021, 22, 25 మూడుసార్లు గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిన కూడా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుంది. చెత్త లారీలు కప్పు లేకుండా తిరగడం వల్ల ప్రజలమీద ఆ చెత్త పడుతుంది. ఇక్కడ నివసించే లక్షల మంది ప్రజలు ఇళ్లలో, ఫ్యాక్టరీలో పని చేసి బ్రతికే కడు పేద ప్రజలు. వారు కష్టపడి సంపాదించే ప్రతి పైసా హాస్పిటల్ కోసం ఖర్చు పెట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు.

వాసనతో శ్వాసకోశ వ్యాధులు, కలుషిత నీటితో అనేక జబ్బులు వస్తున్నాయి. చివరికి పిల్లలు కూడా పుట్టడం లేదని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. ఇవేమీ పట్టించుకోకుండా.. పేద ప్రజల రక్తం తాగుతుంది ఈ ప్రభుత్వం. ప్రజల జీవితాలతో చెలగాటమడుతుంది. నేను ఎంపీ అయ్యాక ప్రభుత్వానికి మొర పెట్టుకున్న కూడా పట్టించుకోవడం లేదు. నగరం నాలుగు మూలలా డంపింగ్ యార్డులు స్ప్రెడ్ చేయమని కోరాం అయినా వినడం లేదు. గ్రామస్థులు ఆక్సిడెంట్స్ తో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు.

ప్రజలు ఎవరైనా అడ్డుకుంటే డ్రైవర్లతో దాడులు చేయిస్తున్నారు. శంకర్ అనే యువకుడు మీద దాడి చేశారు. సమస్య పరిష్కారం చెయ్యకపోతే, గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు అమలు చేయకపోతే చూస్తూ బీజేపీ ఊరుకోదుద

అని హెచ్చరిస్తున్నాం. గతంలో ఇక్కడ ఎంపీ గా పనిచేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాడు, ఆయనకు ఇక్కడి ప్రజల బాధలు తెలుసు సమస్య పరిష్కరిస్తాం అనుకున్నాం అయినా పరిష్కారం కావడం లేదు. తీవ్రంగా హెచ్చరిక చేస్తున్నా. ఒకే దగ్గర చెత్త వేయవద్దు. ఇక్కడ ఉన్న గుండ్ల చెరువునుండి ఎదులాబాద్ చెరువు వరకు అన్ని చెరువులు కలుషితం అయ్యాయి. మూసీ కెమికల్ కంటే ఇది ప్రమాదకరం. భూగర్భ జలాలు కూడా విషపూరితం అయ్యాయి. ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. .

# బిల్లులు అడిగినందుకు: సర్పంచులను జైలు పాలు చేసిన కాంగ్రెస్ సర్కారు

**సిద్దిపేట: పెన్ పవర్:**గ్రామాల్లో పెండింగ్ బిల్లులు ఏవి మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజం.కాంగ్రెస్ పాలనలో పారిశుధ్యం పడకేసిందిసిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ లోకి వలసల వెల్లువ కాంగ్రెస్, బీఎస్పీ ఖాళీ.స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తు చిత్తుగా ఓడించాలి.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కేసీఆర్ అభివ ృద్ధి పాలనను కోరుకుంటూ సిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. కుకునూరుపల్లి, గజ్వేల్, జగదేవ్‌పూర్ మండలాలకు చెందిన కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల కీలక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు గజ్వేల్ లో మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి హరీష్ రావు గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందరరేగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.అవ్వ తాతలకు నెలకు 4000 పెన్షన్ ఇస్తామని బాండ్లు రాసిచ్చి, అధికారంలోకి వచ్చాక మొండిచేయి చూపారు. రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది.. యాసంగి రైతుబంధు పడలేదు,2 లక్షల రుణమాఫీ సగం మందికి కూడా పూర్తి కాలేదు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను గోస పెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం.

ఎన్నికలప్పుడు కాంగ్రెస్ నాయకులు ఆరాటేంగా ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయింది. ఒక్కరికైనా తులం బంగారం



ఇచ్చారా? కొత్తవి దేవుడెరుగు, ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా నెలల తరబడి పెండింగ్ లో పెట్టి పేదల పెళ్లిళ్లకు సాయం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు.గతంలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు ఆపివేసి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. బిల్లులు ఇవ్వాలని అడిగిన పాపానికి సర్పంచులను జైలు పాలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. సర్పంచుల పదవీ కాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించకుండా, ప్రత్యేక అధికారుల పాలన తెచ్చి గ్రామాలను ఆగం చేశారు.గ్రామాల్లో ఖర్చులు భరించలేక పంచాయతీ కార్యదర్శులు లీవులు పెట్టి వెళ్ళిపోయే పరిస్థితి వచ్చింది.కనీసం స్ట్రీట్ లైట్స్ నిర్వహణ లేక గ్రామాలు చీకటిమయం అయిపోయాయి. పారిశుధ్యం పడకేసి విషజ్వరాలు విజ ృంభిస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటుతో బుద్ధి చెప్పాలి, చిత్తు చిత్తుగా ఓడించాలి. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే, మళ్ళీ మనకు మంచి రోజులు వస్తాయి, అందరి కష్టాలు తీరుతాయి.

**చేరికల వివరాలు:**

మాజీ ఎఫ్.డి.సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దేవి రవీందర్, గ్రామ అధ్యక్షుడు ఎక్కడ దేవి శ్రీశైలం ఆధ్వర్యంలో..కుకునూరు పల్లి మండలం రాయవరం గ్రామం కాంగ్రెస్ నుండి మాజీ ఉప సర్పంచ్ గుర్రం మహేందర్, కమ్మరి రవి, బీఎస్పీ మండల్ ప్రెసిడెంట్ బక్కోళ్ల కరా?కర్, విలేజ్ ప్రెసిడెంట్ ఎడబాట్ల రాజు, గుర్రం పరశురాములు, గ్రామ వైస్ ప్రెసిడెంట్ పెర్క రంగస్వామి, రాగం అనిల్, రసం కార్తీక్ తదితరులు చేరారు.

గజ్వేల్ మండలం, దాతర్‌పల్లి సర్పంచ్ అభ్యర్థి తలారి స్వాతి స్వామి, అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, తోట గోపాలక ృష?, గూడూరు వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సుమన్, తలారి సత్యనారాయణ, తలారి సాయిబాబా ఆధ్వర్యంలో.. జూపల్లి మధు, వనం నరేష్, కంటే ప్రశాంత్, దుబ్బల రమేష్, దుబ్బల రాజు, దుబ్బల సిద్ధూ, జూపల్లి క ృష? తదితరులు చేరారు.

జగదేవ్‌పూర్ మండలం బండతిమ్మాపూర్ గ్రామానికి చెందిన కీసరీ నరసింహ మరియు తిమ్మాపూర్ సర్పంచ్ అభ్యర్థి, నాయకులు పార్టీలో చేరారు.

కాంగ్రెస్, బీఎస్పీల నుండి వచ్చిన నాయకులకు పార్టీలో సముచిత గౌరవం ఉంటుందని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని హరీష్ రావు సూచించారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం

**సంగారెడ్డి పెన్ పవర్:** పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగిలో శాండ్విక్ పరిశ్రమ సౌజన్యంతో కోటి రూపాయలతో చేపట్టిన ఆర్వో వాటర్ ఏటీఎం, బయో కంపోసిట్ కేంద్రం, అంగన్వాడి ప్రాథమిక పాఠశాలలపై ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్, సోలార్ స్ట్రీట్ లైట్స్, ఎలక్ట్రిక్ చెత్త సేకరణ ఆటోలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ముత్తంగి డిఎన్ కాలనీ నుండి పాశమైలారం 100 ఫీట్ల రహదారి వరకు రెండు కోట్ల పదిలక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి మరియు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముత్తంగి అభివ ృద్ధి కోసం శాండ్విక్ పరిశ్రమ అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. రాబోయే రోజుల్లో గ్రామ అభివ ృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమల సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివ ృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల మధ్య మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, శాండ్విక్ పరిశ్రమ సిఎస్ఆర్ రెడ్డి రవి అరోరా, సీనియర్ నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస రెడ్డి, మేరాజ్ ఖాన్, రామక ృష?, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం...

### ఎన్నికల విధులు నిర్వహించే ముగ్గురికి తీవ్ర గాయాలు... ఆసుపత్రికి తరలింపు

**కరీంనగర్ పెన్ పవర్:** జిల్లాలో రాజీవ్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎన్నికల విధులు నిర్వహించే ముగ్గురు ఉద్యోగుల తో పాటు మరో ఇద్దరు గాయపడ్డారు.తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్ వద్ద రాజీవ్ రహదారిపై రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎన్నికల విధులు నిర్వహించే బెజ్జంకి ఆర్ఐ సంతోష్, హెడ్ కానిస్టేబుల్ కనుకయ్య, టైపిస్ట్ రమేష్ లకు గాయాలయ్యాయి. మరో కారులో ఉన్న ఇద్దరు గాయపడ్డారు. గాయపడ్డ వారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

కరీంనగర్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. అదుపుతప్పి డివైడర్ ను దాటుకొని ఎదురుగా వచ్చిన కారును ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. కారు తుక్కుతుక్కు కావడంతో కారు ఎంత వేగంగా ఉందో అర్థమవుతుందని భావిస్తున్నారు.

అదే రోడ్డుపై గత రాత్రి తిమ్మాపూర్ స్టేజ్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో విద్యార్థి నాయకుడు పొన్నం శ్రీకాంత్ ప్రాణాలు కోల్పోయారు. రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టినట్లు భావిస్తున్నారు మృతుడు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ సోదరుడు. రాజీవ్ రహదారిపై నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతుండడంతో వాహనదారులు రోడ్డు పక్కన ఉన్న గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు.